క్లుప్తంగా

పండ్లతోటలు పెంచాలి



మాట్లాడుతున్న ఆర్డీవో

శంకరపట్నం: రైతులు పండ్ల తోటలు పెంపకం చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్డీవో సంధ్యారాణి అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాయలంలో ఉపాధిహామీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వందరోజులు పనిచేసిన కూలీలకు జాబ్‌శిక్షణ ఇవ్వాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో బషీరొద్దీన్, ఏపీవో శారద, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తిచేయాలి



గన్నేరువరం: గుండ్లపల్లి నుంచి మండలకేంద్రం మీదుగా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని యువజన సంఘాల నాయకుడు సంపతి ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రోడ్డు పనులను రూ.71 కోట్లతో చేపట్టారని, గుండ్లపల్లి నుంచి జంగపల్లి వరకు మాత్రమే రహదారికి ఇరువైపులా చెట్ల తొలగించారన్నారు. ఎన్నికల కోసమే ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మార్గం మల్లేశం, క్లెం మల్లారెడ్డి, నూనె మల్లారెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

టికెట్ కేటాయించాలని వినతి

రామడుగు: కరీంనగర్ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్ రావ్ ఠాక్రేను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుతో కలిసి విన్నవించారు.

నియామకం

హుజూరాబాద్ : బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గంగిశెట్టి ప్రభాకర్‌ను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా గంగిశెట్టి ప్రభాకర్ మాట్లాడుతూ .. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభాకర్ నియామకం పట్ల బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, కౌన్సిలర్ పైళ్ల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, నాయకులు ఎండీ అజార్, పల్లేని దేవేందర్ రావు, వినయ్, అంకతి వాసు, హొడ్నాల విజయ్ తదితరులు, హర్షం వ్యక్తంచేశారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

హుజూరాబాద్ : పట్టణంలోని యాదవ వీధిలో బుధవారం యాదవ కులస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షుడు బద్దుల రాజ్‌కుమార్ యాదవ్, యాదవ సంఘం నాయకులు సమ్మయ్య, భాషబోయిన రవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మడిపల్లిలో..

మండలంలోని మడిపల్లిలో ఎస్సీ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు. కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లె గ్రామ శ్రీ హనుమాన్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందికొండ మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా రామంచ లక్ష్మారెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, కాంతాల సురేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నారాయణరెడ్డి, జోగిరెడ్డి, ఎక్స్‌క్యూటివ్ మెంబర్, మీడియా కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి, ఎక్స్‌క్యూటివ్ మెంబర్‌గా గోవర్ధన్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఏంరెడ్డి సంజీవరెడ్డి నియమితులయ్యారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రామడుగు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. రుద్రారంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం, నిర్వహించారు. సర్పంచ్ అమరేందర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గండి పూడ్చరు.. బ్రిడ్జి నిర్మించరు

- ఇప్పటికే నాలుగుసార్లు గండిపడ్డ గంగాధర – ఇస్తారిపల్లి రొడ్యాం
- ఇబ్బంది పడుతున్న ప్రజలు, రైతులు
- బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి



గంగాధర - ఇస్తారిపల్లి మధ్య తెగిన రొడ్యాం

గంగాధర: భారీ వర్షాలకు వరద ఉధృతికి తరుచూ రొడ్యాంకు గండి పడుతుండగా మరమ్మతులు చేపట్టినా రోడ్డు కొట్టుకుపోతుండటంతో ఇరు గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని గంగాధర-నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్తారిపల్లి గ్రామాల మధ్య ఉన్న వాగుపై రొడ్యాం తరుచూ తెగిపోతోంది. దీంతో రాకపోకలు సాగించాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గతేడాది నుంచి ఇప్పటి వరకు రొడ్యాంకు నాలుగు సార్లు గండి పడిందని ఇస్తారిపల్లి గ్రామస్తులు తెలుపుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం నుంచి వరద ఉధృతి తగ్గడం లేదని, గండిపడ్డ రొడ్యాం వద్ద గండి పూడ్చకపోవడంతో పాటు బ్రిడ్జి నిర్మించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏడాది కింద గండి

గతేడాది వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలతో పాటు, ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు గంగాధర ఎల్లమ్మ చెరువులోకి చేరడంతో కట్టకు గండిపడింది. వాగులోని వరద ఉధృతికి గ్రామంలోని ఇళ్లు నీట ముంచడంతో పాటు, గ్రామ సమీపంలోని వాగుపై నిర్మించిన రొడ్యాం కొట్టుకుపోయింది. అధికారులు బాధితులను పునరావాసానికి తరలించి, రెండ్రోజుల తర్వాత తిరిగి గ్రామానికి తీసుకువచ్చారు. రాకపోకలకు సాగించేందుకు రొడ్యాంకు మరమ్మతు పనులు చేయించారు. నాలుగు రోజులకే మళ్లీ వర్షం కురవడంతో మట్టి, పైపులు కొట్టుకుపోయాయి. ఇలా నాలుగు సార్లు కొట్టుకుపోవడంతో మరమ్మతు పనులు చేపట్టారు. ప్రస్తుతం రొడ్యాం వద్ద ఆరడుగుల లోతు ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. చెరువు కట్టకు పడిన గండి పూడ్చితేనే వరద ఉధృతి తగ్గుతుందని, రొడ్యాం మరమ్మతు చేపట్టాలని స్థానికులు పేర్కొంటున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



గంగాధర-ఇస్తారిపల్లి గ్రామాల మధ్య ఉన్న రొడ్యాంకు గండిపడి కొట్టుకుపోవడంతో రాక పోకలకు ఇబ్బంది తప్పడంలేదు. గంగాధరకు వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం తిరిగివెళ్లాల్సి వస్తుంది. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టేవరకు మరమ్మతు పనులు చేపట్టాలి.

– రాజమౌళి, ఇస్తారుపల్లి

బ్రిడ్జి పనులు చేపట్టాలి



ఎల్లమ్మ చెరువు, వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి సమస్య పరిష్కరించాలి. రొడ్యాంపై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనుల నిమిత్తం గ్రామానికి వచ్చేవారు, గంగాధర వైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

– కుమారస్వామి, ఇస్తారుపల్లి

నిధులు మంజూరయ్యాయి



వరద ఉధృతికి గంగాధర-ఇస్తారుపల్లి రొడ్యాం తరుచూ గండి పడుతుండటంతో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. బ్రిడ్జి నిర్మాణానికి దాదాపు రూ. కోటి మంజూరయ్యాయి. టెండర్లు సైతం ఖరారయ్యాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– గంగాధర్, సర్పంచ్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి
- వలు అభివృద్ధి పనులు ప్రారంభం



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ : సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హైస్కూల్ క్రీడా మైదానంలో రూ.10 కోట్లతో నిర్మించనున్న మినీ స్టేడియం పనులకు భూమిపూజ, 25వ వార్డులో కరీంనగర్- వరంగల్ ప్రధాన రహదారిపై మురుగు కాలువ పనులకు, సైదాపూర్ రోడ్డు నుంచి వాటర్ ట్యాంకుల వద్ద వెళ్లే దారిలో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎమ్మెల్యే అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడంతో ఎన్నో పనులు ఆగిపోయాయన్నారు. ఈటల రాజేందర్ మంత్రిగా రెండుసార్లు పనిచేసినా ఎందుకు అభివృద్ధి జరగలేదో ప్రజలు గమనించాలన్నారు. సైదాపూర్ రోడ్డులో రూ.6కోట్లతో గుంతలరోడ్డుకు మరమ్మతు చేశామన్నారు. పట్టణంలో కోట్లాది రూపాయలతో మినీ కలెక్టరేట్ భవనాన్ని నిర్మిస్తామని, మోడల్ చెరువు ప్రాంతాన్ని సిద్ధిపేట పెద్ద కోమటి చెరువు మాదిరిగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే, అభివృద్ధి పనులకు రూ. వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మినీ స్టేడియంలో హాకీ గ్రౌండ్, ఫుట్‌బాల్, ఖోఖో స్విమ్మింగ్ పూల్, బాస్కెట్‌బాల్, షటిల్ కోర్టులతో పాటు పార్కింగ్, స్టేడియంలో కేఫ్ టేరియా కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఈటల నిర్లక్ష్యంతోనే జిల్లా ఏర్పాటు కాలేదు..

జిల్లాల పునర్విభజన సమయంలో హుజూరాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ఏర్పాటు కోసం ఈ ప్రాంత వాసులు ఉద్యమాలు చేశారని, అప్పటి మంత్రి ఈటల రాజేందర్ నిర్లక్ష్యంతోనే జిల్లా ఏర్పాటు కాలేదన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎంపీపీ ఇరుమళ్ల రాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, జెడ్పీటీసీ బక్కారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం



శంకరపట్నం : పార్టీలో చేరినవారితో కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: రాష్ట్ర అభివృద్ధితో పాటు రైతులు, పేదలు, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని చొక్కారావుపల్లెలో కాంగ్రెస్ జెండాను బుధవారం రాత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ.5 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. మానేర్ డ్యాంపై గన్నేరువరం నుంచి కరీంనగర్ వరకు బ్రిడ్జి నిర్మాణం చేపడుతామన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలకు మోసపోవద్దన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, కార్యదర్శి సునీల్, ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, సర్పంచ్‌లు ముస్కు కరుణాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ సంపత్‌రెడ్డి, మల్లేశం, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

శంకరపట్నం : మండలంలోని కరీంపేట మాజీ ఎంపీటీసీ దంపతులు గోపు విజయ-మల్లేశం, టీఆర్ఎస్ మాజీ నాయకుడు ఆడెపు దామోదర్, అనుచరులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం సత్యనారాయణ కరీంపేట, ఆముదాలపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అధికార పార్టీకి చెందిన సమారు వందమంది యువకులు, మహిళలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు బసవయ్య, రమణారెడ్డి, మల్లారెడ్డి, స్వామి, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న డీఎంవో పద్మావతి

జమ్మికుంట: ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని కరీంనగర్ డీఎంవో (జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి) పద్మావతి అన్నారు. బుధవారం పట్టణంలోని పత్తి మార్కెట్ యార్డులో కార్యదర్శి గుగులోతు రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో స్వీప్ (సిస్టమెటిక్ ఎలక్ట్రోలర్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. పట్టణ ప్రాంతంలో ఓటుశాతం తక్కువగా నమోదు అవుతుంటుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు ఒల్లాల శ్రీనివాస్, రెవెన్యూ అర్ఐ, బీఎల్‌వోలు, హమాలీలు, దడ్వాయిలు, అడ్తిదారులు, ఖరీదు వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మల దహనం



హుజూరాబాద్ : ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అధినాయకత్వాన్ని బీసీలకు కేటాయించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో 90 శాతం అణగారిన కులాలకే కేటాయించాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, స్థానిక సంస్థల్లో టికెట్ల మొత్తంలో 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ మహరాజ్, జిల్లా నాయకులు చిలువేరు రాకేశ్, గురుకుంట్ల రాకేశ్ మహరాజ్, స్టూడెంట్ జిల్లా అధ్యక్షుడు సదస్, మండల నాయకులు రాజు, శ్రీనివాస్, వెంకటేశ్, నరేశ్, రవితేజ, అశోక్, సందీప్, విష్ణు, శ్రీరామ్, ప్రశాంత్, గట్టు మల్లు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని కరీంనగర్ -వరంగల్ రహదారిపై ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నియోజకవర్గ బాధ్యులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 7 శాతం లేని అగ్రకులాలు రాజ్యమేలుతున్నాయన్నారు. నాయకులు సురేశ్, నర్సన్న, అంజి, శంకర్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి మళ్లీ బీఆర్ఎస్



సభకు తరలుతున్న నాయకులు

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల నుంచి బీఆర్ఎస్ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ఆర్థికమంత్రి హరీశ్ రావు హాజరయ్యే సభకు కార్యకర్తలు వేలాదిగా తరలివెళ్లారు. ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు బేతి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు సాంబారి కొంరయ్య, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ పెనుకుల తిరుపతి, మండల ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి రాంబాబు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం వీణవంక నుంచి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు.

శాంతి భద్రతలకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ రవీందర్

గన్నేరువరం: శాంతి భద్రతలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తిమ్మాపూర్ సర్కిల్ సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీలు చూడాలన్నారు. మండలకేంద్రంలోని కల్యాణ మండపంలో ఎస్సై చందా నరసింహారావు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సమావేశాలు, సభలు, ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పోడితే చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మండల అధ్యక్షులు గంప వెంకన్న, ముస్కు ఉపేందర్‌రెడ్డి, శంకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు నవీన, వైఎస్సార్‌సీపీ, బీఎస్పీ నాయకులు సంపతి ఉదయ్, కల్లెపల్లి భూమయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి శ్రీశైలం, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సహకరించాలి

రామడుగు: రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీల నాయకులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని చొప్పదండి సీఐ రవీందర్ కోరారు. రామడుగు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... వినాయక చవితి, మిలాద్ ఉల్ నబీ ఒకేరోజు వస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుకోకుండా వేడుకలు జరుపుకోవాలన్నారు. డీజేలకు అనుమతులు లేదన్నారు. కార్యక్రమంలో ఎస్సై తోట తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మానకొండూర్: మండలంలోని గంగిపల్లిలో మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముందుగా గ్రామంలో పరిసరాలు పరిశీలించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను టీ హబ్‌కు పంపించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్ కుమార్, మైథిలి సీహెచ్‌వో రాజునాయక్, సూపర్‌వైజర్ సరోజ, ఏఎన్ఎం యాద జయప్రద పాల్గొన్నారు.

వేగురుపల్లిలో..

మానకొండూర్ రూరల్: మండలంలోని వేగురుపల్లిలో బుధవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది జీవన్‌రెడ్డి, జుబేర్, అన్నపూర్ణ, ఏఎన్ఎంలు పావని, శిరీష, సర్పంచ్ సంగీత, జీపీ సెక్రెటరీ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ మారుమూల గ్రామాల్లో తపాలా సేవలు

చొప్పదండి: మారుమూల గ్రామాలకు పోస్టాఫీస్ సేవలు అందుతున్నాయని కరీంనగర్ తపాలా అధికారి శివాజీ తెలిపారు. చొప్పదండిలోని ఉప తపాలా కార్యాలయంలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం జరిగింది. కార్యక్రమానికి హాజరై అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తపాలా సేవలు మారుమూల ప్రాంత ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్, కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, మేనేజర్ రేవతి, కౌన్సిలర్లు మహేశ్, శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తాటికొండ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

✦ ఒకరికి గాయాలు

శంకరపట్నం : మండలంలోని కొత్తగట్టు శివారులో కారు, ఆటో ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. కొత్తగట్టుకు చెందిన రామగిరి పవన్ కొత్తగట్టు నుంచి మొలంగూర్‌కు ఆటోలో వెళ్తున్నాడు. కొత్తగట్టు శివారులో ఎదురుగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ కల్యాణ్‌కు గాయాలయ్యాయి. స్థానికులు, బ్లూకోట్ సిబ్బంది రామచంద్రం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

✦ వన దేవతలకు మొక్కులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలోని ముదిరాజు మహిళలు బుధవారం వనభోజనాలకు వెళ్లారు. ముదిరాజు కులస్తులు పాల్గొన్నారు.

✦ ప్రజా సంక్షేమమే ధ్యేయం

వీణవంక: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ముసిపట్ల రేణుక అన్నారు. మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

✦ ఓటరు నమోదుపై అవగాహన

మానకొండూర్ రూరల్: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి అధికారులేలు, రాజకీయ నాయకులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. సమావేశంలో తహసీల్దార్ రాజు ఓటరు నమోదుపై అనుమానాలను నివృత్తి చేసారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

✦ వెదిరలో గడప గడపకూ కాంగ్రెస్

రామడుగు: మండలంలోని వెదిరలో బుధవారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ, ఎస్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య మాట్లాడుతూ ఈనెల 17న, జరిగే విజయభేరికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

✦ కరపత్రం ఆవిష్కరణ

గన్నేరువరం: ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డు కరపత్రాన్ని బుధవారం మండలంలోని జంగపల్లిలో కామన్ సర్వీస్ సెంటర్, మీసేవా వీఎల్ఈ అనుమండ్ల కిషోర్ ఆధ్వర్యంలో సర్పంచ్ అటికం శారద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గీకురు లత, నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

✦ బహుమతులు అందజేత

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బుధవారం స్వచ్ఛతా పక్షోత్సవాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతా కార్యక్రమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి సమన్విత-8వ తరగతి, ద్వితీయ బహుమతి మామిడి జశ్విత-పదో తరగతి, తృతీయ బహుమతి చట్ల జస్వద తొమ్మిదో తరగతి బహుమతుల సాధించారు. ప్రధానోపాధ్యాయుడు రాజమౌళి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

✦ గ్రామ అభివృద్ధే ధ్యేయం

వీణవంక: గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని సర్పంచ్ నీల కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా 48 దుకాణాలు కోల్పోతున్నాయి. దీంతో దుకాణాదారులు ఉపాధి కోల్పోతుండగా సర్పంచ్ వారికి గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో బుధవారం స్థలాలే కేటాయించారు. గ్రామస్తులు, తదితరులున్నారు.

ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అవకాశమివ్వాలి

మానకొండూర్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు పెసరు కుమార స్వామి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయిలో ముదిరాజ్‌ల సదస్సును అధ్యక్షుడు కీసరి సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా భారీ ర్యాలీగా బయలుదేరారు. కార్యక్రమానికి హాజరైన కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ఒక్క ఎమ్మెల్యే సీటు ఇవ్వకుండా అవమానించిందన్నారు. ఎన్నికల్లో ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీకే మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో మాల కనకయ్య, ఎరవేని రామాంజనేయులు, బైకరాజమౌళి, సతీశ్, తిరుపతి, నెల్లి శంకర్, శ్రీధర్, నెల్లి మురళి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందిస్తున్న జెడ్పీటీసీ రవీందర్

చిగురుమామిడి: బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా విభాగం కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు బుధవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ గీకురు రవీందర్ ఉత్తర్వు కాపీని అందజేశారు. అధ్యక్షురాలిగా ముదిమాణిక్యం ఉపసర్పంచ్ ముంజ శిరీష, ప్రధాన కార్యదర్శిగా కూన శిరీషను నియమించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీశ్, విష్ణమాచారి, ఆకుల మొగిలి, కత్తిస్వామి, పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఇందిరాదేవి

హుజూరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు కళాశాల కెరీర్ గైడెన్స్ కో ఆర్డినేట్ సందుపట్ల మధు ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని, త్వరలో కళాశాలలో వివిధ కంపెనీల ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిసోర్స్ పర్సన్ వచ్చిన ఉమేశ్ యంగ్ ప్రొఫెషనల్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీనరసింహ మూర్తి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ దినకర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా.జి.శ్రీనివాస్, పరమేశ్, చారి, సమ్మయ్య, శ్యామలా దేవి, రాజ్ కుమార్, బోధనేతర సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్‌చేసిన నాయకులు

జమ్మికుంట: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి రామారావు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు గుణసాగర్, సతీశ్, రమేశ్, పరమేశ్, రాము, కిరణ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.